క్లుప్తంగా

విద్యార్థులకు కంటి పరీక్షలు


విద్యార్థులకు కళ్ల జోళ్లు అందిస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెం: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల చదువులతో పాటు వారి ఆరోగ్యపై దృష్టి సారించాల్సి ఉంటుందని హెచ్ఎం భవనం భద్రిరెడ్డి పేర్కొన్నారు. అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జాతీయ కంటి చూపు, అంధత్వ నివారణ సంస్థ వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లను శనివారం అందజేశారు. క్లాస్ రూంలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు గుర్తించి కంటి పరీక్షలు చేయిచాలని సూచించారు. ఆకుకూరలు, గుడ్లు తీనాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాలసుబ్రహ్మణ్యం, వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరులకు జోహార్లు


బల్లికురవలో నివాళులర్పిస్తున్న దృశ్యం

బల్లికురవ: ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మాదిగ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు కందుకూరి పేతురు మాదిగ అన్నారు. శనివారం సాయంత్రం బల్లికురవలోని ఎస్సీ కాలనీలో అమర వీరుల ఫ్లెక్సీ ఏర్పాటుతో జోహార్లతో నివాళులర్పించారు. ఇజ్రాయిల్, వంటరి సామేలు, జి.ప్రభాకర్, మందా వీరయ్య, గొట్టిపాటి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

చీరాల రూరల్: ఎమ్మార్పీఎస్, ఎంఎస్.ఈ, ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని స్థానిక అంబేడ్కర్ భవన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, దుడ్డు వందనం మాట్లాడారు. ఏ లక్ష్యం కోసమైతే మాదిగ సోదరులు అమరులయ్యారో ఆ లక్ష్యం ప్రస్తుతం మందా కృష్ణ ఆధ్వర్యంలో నెరవేరిందని చెప్పారు. తేళ్ల అశోక్, పిడతల అభిషేక్, తేళ్ల చైతన్య, వంశీ, తేళ్ల రాంబాబు, దుడ్డు అనిల్ తదితరులు పాల్గొన్నారు.


చీరాల: అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు

నేటి నుంచి రంజాన్ నెల ప్రారంభం


మౌలానా కలీ ముద్దీన్ అన్సారి

వేటపాలెం: రంజాన్ మాసం ఆదివారం నుంచి ప్రారంభమైనట్లు స్థానిక మర్కస్ అక్సా మసీద్ మౌలానా కలీ ముద్దీన్ అన్సారి శనివారం తెలిపారు. ఆదివారం వేకువ జామున దీక్షలతో ఉపవాసాలు ప్రారంభమవుతాయని నెల రోజుల పాటు నియమ నిష్టలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర మాసం సమస్త మానవాళికి శాంతి, విశ్వాసం, ఇతరుల పట్ల ప్రేమ, ఆనందాన్ని తీసుకురావాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

ఇష్టపడి చదివితే విజయం


ఎగ్జామ్ ప్యాడ్స్ బహూకరిస్తున్న ఎంఈఓ, హెచ్ఎం, దాతలు

కొడవలివారిపాలెం (కారంచేడు): మండలంలోని పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో విజయం సొంతం చేసుకోవాలంటే తప్పకుండా కష్టపడి చదవాలని ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలతో పాటు, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను శనివారం ఘనంగా నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. పూర్వ విద్యార్థులు కుమ్మరి అలెగ్జాండర్, కుమ్మరి అశోక్‌కుమార్, ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్‌లను ఉచితంగా అందించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. హెచ్ఎం ఏ. ఉమామహేశ్వరరావు, పాఠశాల స్థలదాత కుటుంబీకులైన వెనిగండ్ల రామనాథం బాబు, ఎస్ఎంసీ చైర్మన్ కుమ్మరి స్నేహలత పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జాగ్రత్త

అద్దంకి రూరల్: మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల పట్ల యువత అవగాహన కలిగిండాలని అద్దంకిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ లాజరస్‌బాబు అన్నారు. శనివారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్, రాజకుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎటు చూస్తే అటు దుర్గంధం


రావూరిపేట నుంచి బైపాస్‌రోడ్డు పక్కన చెత్త కుప్పలు


బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గం ఇలా..

- రహదారుల పక్కనే పేరుకుపోతున్న చెత్తదిబ్బలు
- నిరుపయోగంగా చెత్త నుంచి సంపద కేంద్రాలు
- పట్టించుకోని అధికారులు

వేటపాలెం:

మండలంలోని పలు గ్రామాలు మురికి కూపంగా మారుతున్నాయి. రహదారులువ్యర్థాలకు నిలయాలుగా మారడంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యావసరాలకు వినియోగించే ప్లాస్టిక్, నిల్వ పదార్థలను రోడ్డు పక్కనే వేస్తున్నారు. చెత్త కుప్పలుగా పేరుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. చెత్తాచెదారం గాలికి రోడ్ల పైకి రావడం, చెత్త కుప్పలకు తరచూ నిప్పు పెట్టడం వల్ల రోడ్లు పొగబారి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. మండల కేంద్రమైన వేటపాలెం సెంటర్ నుంచి బైపాస్ రోడ్డుకి వెళ్లే మార్గంలోని కుందేరు ప్రధాన రోడ్డు పక్కన, రావూరిపేట నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రోడ్డుకి ఇరువైపులా, దేశాయిపేట నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా గ్రామ శివారుతో పలు గామాల శివార్లలో రోడ్డు పక్కనే గ్రామాల నుంచి సేకరించిన చెత్తను రోడ్డుకు ఇరువైపులా పడేస్తూ డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. దీని ద్వారా దుర్గంధభరితంగా మారి రాకపోకలు సాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ప్రయాణికులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ చెత్తకుప్పలను నిప్పు పెట్టడం వల్ల ఈ మార్గాల్లో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా ఉన్నాయి.

రోడ్డు పక్కనే జంతు కళేబరాల వ్యర్థాలు

వేటపాలెం నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి కుందేరు రోడ్డు పక్కనే కోళ్లు, పొట్టేళ్లు కోసిన వ్యర్థ పదార్థాలు రోడ్డు కిరువైపులా పడేస్తున్నారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు, పాదచారులకు దీని నుంచి వచ్చే దుర్గంధంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో తాగి పడేసిన కొబ్బరి బోండాలు రోడ్డు పక్కనే పడేస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాలు పూర్తిగా వినియోగంలోకి రాకపోవడంతో గ్రామ శివార్లు డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. తూతూ మంత్రంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నిర్మించడంతో చాలా చోట్ల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు శిథిలస్థితికి చేరుకున్నాయి. సంపద తయారీ కేంద్రాలు గ్రామ శివారులో నిర్మించడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. రాత్రి సమయాల్లో మందుబాబులకు నిలయాలుగా మారాయి. ప్రజారోగ్య పరిరక్షణకు పచ్చదనం పరిశుభ్రత, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలపై అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. నామమాత్రంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలు అవగాహన లోపంతో వ్యర్థాలను రోడ్డు చెంతనే విడిచిపెట్టడంతో పెద్ద కుప్పలుగా పేరుకుపోయి ప్రజారోగ్యానికి అవరోధాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తా చెదారంపై ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రత కాపాడాలని కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ఇలా..

చీరాల టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించినా ఆచరణ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. చీరాల ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో చెత్తకుప్పలు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. కార్యాలయాలకు వివిధ పనులపై వస్తున్న జనం అవస్థలు పడుతున్నారు. కనీసం కార్యాయాల ఆవరణలో ఉన్న చెత్తకుప్పలను తొలగించి బ్లీచింగ్ కూడా చల్లడం లేదు. చీరాల రెవెన్యూ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం చుట్టూ చెత్తాచెదారాలను తొలగించేందుకు అధికారులు కనీసం చర్యలు తీసుకోవడం లేదు. మురుగు నీరు, నిరుపయోగంగా ఉన్న వస్తువులతో అపరిశుభ్ర పరిసరాలు ఏర్పడ్డాయి. ఎంపీడీవో కార్యాలయం వెనుక చిల్లచెట్లు, చెత్తకుప్పలు పెరిగిపోవడంతో కీటకాల తాకిడిగా ఉందని కార్యాలయాలకు వచ్చే ప్రజలు చెబుతున్నారు.


వేటపాలెం నుంచి బైపాస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో కుందేరు వద్ద చెత్త దిబ్బలు


చెత్తకుప్పలో కలిసిపోయిన వర్షపాతం కొలిచే పరికరం


చెత్త కుప్పలు, వ్యర్థాలతో నిండిన యంత్ర పరికరాల ఆవరణ

పింఛన్ల పంపిణీలో అవకతవకలు వద్దు


దేవాంగపురిలో నగదు అందిస్తున్న ఎంపీ కృష్ణ ప్రసాద్, పక్కన ఆర్డీవో చంద్రశేఖర నాయుడు


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ లక్ష్మీనారాయణ

చీరాల టౌన్– చీరాల: ఎన్టీఆర్ భరోసా పథకంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా కలిగిందని బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం చీరాల మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీలో, పేరాలోని ముస్లింషాదీఖానా ఏరియాలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ పరిశీలించి నగదు అందించారు. పేరాల ఏఆర్ హైస్కూల్‌ను తనిఖీ చేసి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. హైస్కూల్‌లో ఆగిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు సూచించారు. పింఛన్ పంపిణీ విధులు కేటాయించిన సచివాలయాల ఉద్యోగులు, వీఆర్వోలు, పంచాయతీరాజ్ సిబ్బంది పింఛన్ల పంపిణీని అవకతవకలు లేకుండా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించాలన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఒకటో తేదీన పింఛన్లు అందిస్తున్నారన్నారు. ఎంపీ వెంట చీరాల నియోజకవర్గ ప్రత్యేకాధికారి, చీరాల ఆర్డీఓ టి.చంద్రశేఖర నాయుడు, తహసీల్దార్ కె.గోపీకృష్ణ, ఎంపీడీవో పి.శివసుబ్రమణ్యం, పంచాయతీల సెక్రటరీలు, వీఆర్వోలు, సచివాలయాల ఉద్యోగులు, కూటమి నాయకులున్నారు.

నిర్ణీత సమయంలో పింఛన్లు పంపిణీ చేయాలి

యద్దనపూడి: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలోని లబ్ధిదారులకు నిర్ణీత సమయంలోగా పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని పోలూరులో పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఎటువంటి అవకతవకలు లేకుండా పింఛన్ల పంపిణీని చేపట్టాలని, తదుపరి నివేదికలను మండల అధికారులకు సమర్పించాలన్నారు. మండలంలో మెత్తం 4875 మంది పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా 4551 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశామని మెత్తంగా 93.35 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశామన్నారు. కార్యదర్శి అశోక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ బాబు

ఇంకొల్లు (చినగంజాం): కెనరా బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అంబటి రమేష్ బాబు అన్నారు. ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం.. పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మాణమైన వ్యాయామశాలను శనివారం కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అంబటి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి పాఠశాల హెచ్ఎం పిడవర్తి పేరిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ వ్యాయామశాలను గ్రామ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంతో ఉండాలని కోరారు. విద్యోన్నతి పథకం కింద పాఠశాలలో బాలికల విద్య అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలియజేశారు. పాఠశాల పాలకవర్గ కమిటీ అధ్యక్షుడు బొగ్గవరపు చెంచుపున్నయ్య, కరస్పాండెంట్ గోరంట్ల పున్నయ్య, కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ పాపసాని వెంకటరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గోరంట్ల పూర్ణచంద్రరావు, పేర్నిబాపయ్య, పర్చూరు హైస్కూల్ హెచ్ఎం ఈదర రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను బాగా చదివించండి


పర్చూరు: బాలింతలను సత్కరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


మాట్లాడుతున్న అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు

పర్చూరు(చినగంజాం): ఆడపిల్లలను బాగా చదివించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అన్నపూర్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శనివారం అన్నంబొట్లవారిపాలెంలో నిర్వహించిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బాలింతలు, గర్భిణులను ఘనంగా సత్కరించారు. పిల్లలు జన్మించిన తరువాత వారి పేరు మీద మొక్కలు నాటాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. పిల్లలతో పాటు మొక్కలు కూడా పెరిగి పెద్దగా అయిన తరువాత అందరికీ ఉపయోగ పడతాయని వివరించారు. ర్యాలీ నిర్వహించి అందరికీ అవగాహన కల్పించారు. అనంతరం అందరూ కోలాటాన్ని ప్రదర్శించారు. వీఆర్వో అనూష, ఏఎన్ఎం బంగారమ్మ, ఇంజినీరింగ్ సహాయకులు ఉమామహేశ్వరి, వెటర్నరీ సహాయకులు నాగేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరు: పూర్తిస్థాయి మహిళా సాధికారత సాధించినప్పుడే మహిళలకు గౌరవమని సూపర్‌వైజర్ కె. పద్మ అన్నారు. మార్చి 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా దినోత్సవ వారోత్సవాలను మండలంలోని జొన్నతాళి అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ యూపీ పాఠశాలలోని బాలికలకు.. మహిళలకు ఎదురయ్యే సమస్యలు.. వాటి పరిష్కారాల పట్ల అవగాహన కల్పించి బాల్యవాహాల వలన కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. హెచ్ఎం రేణుక అంకమ్మ, ఉపాధ్యాయురాలు ప్రసన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు కె. కోటేశ్వరమ్మ, సుజాత, ఆశ వర్కర్ జాయ్, ఏఎన్ఎం శ్యామల తదితరులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: మహిళలు చదువుకుంటే దేశమే అభివృద్ధి చెందుతుందని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా శనివారం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వైద్య శిబిరంలో మాట్లాడారు. ఆడపిల్లలన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అనంతరం ఆడపిల్లల ఎత్తు బరువులను కొలిచి, వారికి ఆరోగ్య పరమైన సలహాలను అందజేశారు. ఎస్సై వినోద్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బాలరాజేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

కారంచేడు: మహిళలను గౌరవించాలని ఎస్ఐ వి. వెంకట్రావు అన్నారు. శనివారం కారంచేడు చెరువుకట్ట మీద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకల్లో మాట్లాడారు. సమాజంలో మహిళలకు ఎప్పుడూ ప్రత్యేకమైన స్థానం ఉంటుందన్నారు. అలాగే మహిళలను మనం గౌరవించడమే కాకుండా మన బిడ్డలకు కూడా బాలికలను గౌరవించేలా నేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ పోటీలు నిర్వహించారు. ఏఎస్ఐ బి. శేషసాయి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ సూపర్ హిమబిందు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేటపాలెం: విద్యార్థినులు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ గురించి శనివారం వివరించారు. మహిళ చట్టాలు వాటిని మహిళలు ఏ విధంగా ఉపయోగించు కోవాలనే దానిపై అవగాహన కల్పించారు. అలాగే పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ విజయ్‌కుమార్ విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

యద్దనపూడి: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత అన్నారు. మహిళా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని జాగర్లమూడి ఏఎస్ హైస్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వారోత్సవాల్లో భాగంగా మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గృహ సందర్శనలో భాగంగా ఆడపిల్ల జన్మించిన ఇంటికి వెళ్లి పాప పేరున ఒక మొక్క నాటారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నాగరాజు, త్రివేణి, సుజాతమ్మ సునీత, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చీరాల: ఈనెల 8వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ మోయిన్ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెడికల్ క్యాంపు నిర్వహించారు. ట్రైనీ డీఎస్పీ అభిషేక్, రూరల్ సీఐ శేషగిరిరావు, సిబ్బంది ఉన్నారు.


వేటపాలెం: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు


జొన్నతాళిలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ పద్మ


మాట్లాడుతున్న ఎస్ఐ వెంకట్రావు


మహిళా వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది


చీరాల: విద్యార్థినులతో మాట్లాడుతున్న డీఎస్పీ మోయిన్

ఇంటర్ తెలుగు పరీక్షకు 10 మంది గైర్హాజరు

పర్చూరు(చినగంజాం): పర్చూరులోని భవనం అంజిరెడ్డి, తులాబంధుల అర్జునయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షకు 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పరీక్ష కేంద్రం చీఫ్ రవికుమార్ తెలిపారు. కేంద్రంలో శనివారం పరీక్షలు రాయాల్సిన విద్యార్థుల సంఖ్య 94 మంది అని ఆయన తెలియజేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. డిపార్ట్‌మెంటల్ అధికారిగా సునీత వ్యవహరించారు.

20 మంది గైర్హాజరు

బల్లికురవ: బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 20 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ పి. రవీంద్రబాబు తెలిపారు. బల్లికురవ కళాశాలతోపాటు కేజీబీవీ, వలపర్ల ఉన్నత పాఠశాలలోని ప్లస్‌టు, మాగుంట సుబ్బరామిరెడ్డి కళాశాల నుంచి 135 మంది పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 115 మంది మాత్రమే హాజరైనట్లు చెప్పారు.

అద్దంకి రూరల్: అద్దంకి మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1020 మందికి గాను 977 మంది మాత్రమే హాజరైయ్యారు. 43 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి.

10 లోపు రీసర్వే పూర్తి చేయాలి


రీసర్వేపై సూచనలు చేస్తున్న ఆర్డీవో చంద్రశేఖర నాయుడు

చీరాల టౌన్: భూముల రీ సర్వేతో ప్రజలకు ఎనలేని మేలు జరగడంతో పాటు భావితరాలకు భూ సమస్యలు తలెత్తవని, ప్రతి ఒక్కరూ విధిగా తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని చీరాల ఆర్డీఓ తూమాటి చంద్రశేఖర నాయుడు సూచించారు. శనివారం చీరాల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాలులో మండలంలోని సచివాలయాల సర్వేయర్లు, వీఆర్వోలతో భూములు రీ సర్వేపై సమావేశాన్ని నిర్వహించారు. ఆర్డీవో టి.చంద్రశేఖర నాయుడు మాట్లాడుతూ చీరాల మండలంలో 5450 ఎకరాల భూములు రీ సర్వే చేయాల్సి ఉండగా 2475 ఎకరాల భూమి రీసర్వే చేశామన్నారు. మిగిలిన భూములు మార్చి 10 లోపు రీసర్వే పూర్తి చేయాలన్నారు. భూముల రీసర్వే చేయడం వలన ప్రజలకు ఉన్న భూముల హద్దులు తెలుసుకోవడంతో భూములు అన్యాక్రాంతం కావన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు భూముల పూర్తి సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. తహసీల్దార్ కె.గోపీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే జీవీ ముసలయ్య, డీటీ డి.అర్జున్, మండల సర్వేయర్ చెరుకూరి బ్రాహ్మణయ్య, సచివాలయాల సర్వేయర్లు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పోతినవారిపాలెం (కారంచేడు): సాగు భూముల్లో ఎప్పుడూ ఒకే రకమైన పంటలు కాకుండా ప్రతి ఏడాది కొత్త, కొత్త పంటలు సాగు చేసుకోవడం వలన తెగుళ్ల నివారణతో పాటు, మంచి దిగుబడులు కూడా సాధించే అవకాశాలున్నాయని ఏరుకాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మురళి అన్నారు. శనివారం పోతినవారిపాలెం గ్రామంలో మిరప పంట పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హార్టికల్చర్ ఆఫీసర్ అలేఖ్య, సర్పంచ్ పోతిన శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ధర్మానంధరావు, మస్తాన్‌రావు, వెంకటప్పయ్య, రైతులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా వీడ్కోలు సభ



బల్లికురవలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బాలికలు

బల్లికురవ: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ చదువులో రాణిస్తూ పేరు ప్రఖ్యాతలు తేవాలని బల్లికురవ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె. హనుమంతరావు కోరారు. శనివారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జరిగిన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. జీవితంలో స్థిరపడేందుకు ఉద్యోగాలు పొందేందుకు ఉన్నత విద్యకు 10వ తరగతి ఫలితాలే అత్యంత కీలకమన్నారు. 15 రోజులపాటు కష్టపడి చదువుతూ మంచి మార్కులు సాధించాలన్నారు. బాలికలు, బాలురు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఘనంగా రాయల్ హై స్కూల్ వార్షికోత్సవం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులోని రాయల్ హై స్కూల్ వార్షికోత్సవంతో పాటు మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు మహిళా సాధికారత గురించి ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా ఎంఈఓ చిలుకూరి గోపి, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రావుల బాపయ్య పాల్గొన్న కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి.రవీంద్రబాబు, ఇన్‌చార్జ్ కె. మధుబాబు హాజరయ్యారు.


మార్టూరు రాయల్ హై స్కూల్ బాలికల సాంస్కృతిక ప్రదర్శన

మహాప్రస్థానం అభివృద్ధికి భారీ విరాళం


విరాళం అందజేస్తున్న రోజారావు బంధువులు

పర్చూరు(చినగంజాం): అమెరికాలో నివాసముంటున్న పర్చూరుకు చెందిన డాక్టర్ చల్లా రోజారావు, ఆయన ధర్మపత్ని డాక్టర్ చల్లా ప్రగతి రూ. 3 లక్షలు భారీ విరాళాన్ని మహాప్రస్థానం అభివృద్ధి కోసం అందజేశారు. రాజారావు తల్లిదండ్రులు జ్ఞాపకార్థం విరాళాన్ని అందజేసినట్లు బంధువులు తులసి భూచంద్రరావు, తులసి శ్రీనివాసరావు, తులసి భువనేశ్వరరావు, చల్లా బాబు శనివారం తెలియజేశారు. మహాప్రస్థానంలో భారీ షెడ్డు నిర్మించనున్నట్లు నిర్వాహకులు కటారి సురేంద్రబాబు తెలియజేశారు. రంగిశెట్టి ఆంజనేయులు,ఒగ్గిశెట్టి నరసింహం, గడ్డిపాటి శ్రీనివాసరావు,ల గడపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కాకాని పాలెం జెడ్పీ హెచ్ స్కూల్‌లో ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. రోటరీక్లబ్ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సౌజన్యంతో విజయ సూపర్‌స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు వెలగా జగన్ మోహన్‌రావు, గాయత్రి వైద్య పరీక్షలు నిర్వహించారు. చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకర రావు, మలాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.